# సనాతన ధర్మంపై పాట ఆడియో ఆవిష్కరణ



కుత్బుల్లాపూర్ వాస్తవ తెలంగాణ న్యూస్ ప్రతినిధి దుర్గారావు:సామాజిక, సాహిత్య, సాంస్కృతిక సేవా సంస్థ నా ఫౌండేషన్ ఆధ్వర్యంలో రాయారావు విశ్వేశ్వర్ రావు స్వరకల్పన లో రంగరాజు రంగారావు రచించన సనాతన ధర్మంపై పాట ఆడియో ఆవిష్కరణ కార్యక్రమం సూరారం కాలనీ, శ్రీ కళ్యాణ రామచంద్రస్వామి దేవాలయములో శనివారం జరిగింది.నా ఫౌండేషన్ వ్యవస్థాపకులు గోగులపాటి కృష్ణమోహన్ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ప్రముఖ కవి, అవధాని, హాస్యబ్రహ్మ డా. శంకరనారాయణ పాల్గొని ఆడియో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా హాస్యబ్రహ్మ డా. శంకరనారాయణ మాట్లాడుతూ... సనాతన అంటే ఎల్లప్పుడు ఉండేదని, ఆది అంతం లేనిదని, అదే మన సనాతన ధర్మం గొప్పతనమని తెలిపారు, ఈ సనాతన ధర్మం గొప్పతనాన్ని చాటుతూ రంగరాజు రంగారావు ఒక అద్భుతమైన పాటను రాయడం, దానికి రాయారావు విశ్వేశ్వర్ రావు స్వరకల్పన చేయడం అభినందనీయమన్నారు. ఈ సందర్భంగా తన ప్రసంగంలో సనాతన ధర్మం విశిష్టతను తెలియజేస్తూ మధ్యమధ్యలో హాస్యాన్ని జోడించి సభికులను ఉత్తేజపరిచారు.సభాధ్యక్షుడు, నా ఫౌండేషన్ వ్యవస్థాపకులు గోగులపాటి కృష్ణమోహన్ మాట్లాడుతూ సనాతన ధర్మం గురించి, దాని గొప్పతనం గురించి రచయిత చక్కగా వివరించారని తెలిపారు. మన ధర్మం పై ఎన్నో దాడులు జరిగాయని, అయినా మన ధర్మం చెక్కుచెదరడం లేదని ఈ విషయాలను రచయిత వీణుల విందుగా పాటలో పొందుపరచడం విశేషమని పేర్కొన్నారు.పాట రచయిత రంగరాజు రంగారావు మాట్లాడుతూ అన్య మతస్థులు సనాతన ధర్మాన్ని తూలనాడటం తట్టుకోలేక సనాతన ధర్మం విశిష్టతను తెలియపరిచేందుకే ఈ పాటను రచించినట్లు తెలిపారు. ఇంకా ఈ కార్యక్రమంలో శ్రీ రామాలయం కమిటి అధ్యక్షుడు రవీందర్ యాదవ్, స్వరకల్పన రాయారావు విశ్వేశ్వర్ రావు, మంత్రి శేషారావు తదితరులు మాట్లాడుతూ సనాతన ధర్మం గొప్పతనాన్ని, పాట రచనా శైలిని చాటి చెప్పారు. ఈ పాటలో సనాతనం గొప్పతనం గురించి సుందరంగా పాటను తీర్చిదిద్దడం గొప్ప విషయం అని వారన్నారు.ఈ కార్యక్రమంలో ఆలయ ప్రధాన కార్యదర్శి సామంతపూడి మోహన రాజు, రామచంద్రారెడ్డి, వెంకటేష్, చింతపట్ల వెంకటరమణాచార్యులు, సింహాచలం శ్రీధరాచార్యులు, పాపయ్య, సురేష్ శర్మ, కోటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

## సంగారెడ్డి జిల్లా కలెక్టర్ కార్యాలయం ముందు సిఐటియు ధర్నా



సంగారెడ్డి వాస్తవ తెలంగాణ న్యూస్ ప్రతినిధి టీ మాణిక్యం..... సంగారెడ్డి జిల్లాలో ఉన్నటువంటి యుబి పరిశ్రమలను ప్రకటించిన లే ఆఫ్ ను పరిగణలోకి తీసుకొని మళ్ళీ లేఅవును ఎత్తివేయాలని కోరుతూ కలెక్టర్ కార్యాలయం ముందు సిఐటియు ఆధ్వర్యంలో శుక్రవారం ధర్నా నిర్వహించారు. రాష్ట్ర అధ్యక్షుడు చుక్క రాములు మాట్లాడుతూ కార్మికులకు అన్యాయం చేస్తే చూస్తూ ఊరుకోమని తెలిపారు. పరిశ్రమ లే ఆఫ్ వెంటనే రద్దు చేయాలని కోరుతూ ఆయన మాట్లాడుతూ వందల మంది భవిష్యత్తు వీధిన పడుతుందని అనుకోకుండా ఇలాంటి యోవీ పరిశ్రమలను లీవ్ చేయడం ఏమిటని ఆయన ప్రశ్నించారు. గవర్నమెంట్ ఉన్నది మొత్తం పాలసీ మందు పాలసీనే తీసేయాలి లేదంటే ఒక పరిశ్రమ నుంచి ఒక పరిశ్రమను తీసేస్తామంటే ఒప్పుకోమని ఆయన తెలిపారు. పాలసీ విధానాలు ఎలా ఉన్నా 20 సంవత్సరాల నుంచి ఈ పని చేస్తున్నటువంటి పర్సనల్ లో ఉన్న ఉద్యోగస్తులు ఏమి కావాలని ఆయన ప్రశ్నించారు. ఇలాంటి అప్పుడు పరిశ్రమల వెంటనే రద్దు చేయాలని కోరుతూ అనంతరం కలెక్టర్ కార్యాలయంలో వినతిపత్రం సమర్పించారు.

## సంగారెడ్డిలో ప్రశాంతంగా ముగిసిన నవోదయ పరీక్షలు



సంగారెడ్డి వాస్తవ తెలంగాణ న్యూస్ ప్రతినిధి టీ మాణిక్యం.%౫%... సంగారెడ్డిలో నవోదయ ప్రవేశ పరీక్ష లు శనివారం ప్రశాంతంగా నిర్వహించారు. జిల్లాలోని 12 కేంద్రాల్లో 2.6 26 మందికి 1613 మంది విద్యార్థులు హాజరయ్యారు జిల్లా విద్యాధికారి వెంకటేశ్వర్లు నవోదయ పరీక్ష కేంద్రాలను సంగారెడ్డిలో పరిశీలించారు. విద్యార్థులు పరీక్షలు మంచిగా రాసి నవోదయ ప్రవేశ పరీక్షకు ఎంపికైతే వారి యొక్క భవిష్యత్తు మంచిగా ఉంటుందని ఆయన తెలిపారు. దరఖాస్తులు ఎక్కువ వచ్చిన విద్యార్థులు తక్కువ శాతం మంది హాజరు కావడం అర్షనీయమని ఆయన తెలిపారు. వచ్చిన విద్యార్థులు మాత్రం పరీక్షలు మంచిగా హాజరై ప్రశాంతంగా పరీక్షలు రాసినారని ఆయన తెలిపారు. ఒకసారి నవోదయ పాఠశాలలో చేరిస్తే వారు జీవితం మొత్తం సెటిల్ అయినట్లు అని ఆయన వివరించారు. పదవ తరగతి వరకు నుంచి మల్లు 12 ఇంటర్మీడియట్ డిగ్రీ కూడా నవోదయలో ఉంటుందని పిజి వరకు చదువుకోవచ్చని ఆయన తెలిపారు. ఇలాంటి అప్పుడు మంచి అవకాశాన్ని విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని ఆయన తెలిపారు.

## సంగారెడ్డి జిల్లాలో టిడిపిని పూర్వవైభవం తీసుకువస్తాం




సంగారెడ్డి వాస్తవ తెలంగాణ న్యూస్ ప్రతినిధి టీ మాణిక్యం.%౫%.... సంగారెడ్డి జిల్లాలో టిడిపికి పూర్వవైభవం తీసుకొస్తామని మెదక్ పార్లమెంట్ అధ్యక్షుడు రమేష్ అన్నారు. ఎన్టీఆర్ వర్ధంతి సందర్భంగా పోతిరెడ్డిపల్లి చౌరస్తాలోని ఆయన విగ్రహానికి శనివారం పూలమాలలు వేసి నివాళు లర్పించారు. ఆయన మాట్లాడుతూ ఎన్టీఆర్ ముఖ్యమంత్రిగా అనేక సంక్షేమ పథకాలు అమలు చేసినట్లు తెలిపారు. ఎన్టీఆర్ చేసినటువంటి సేవలు మరి ఇలాంటి ముఖ్యమంత్రి కూడా చేయలేరని ఆయన తెలిపారు. మండలాలను చేసి ఘనత ఎన్టీఆర్ ది అని తెలిపారు రెండు రూపాయల కిలో బియ్యం చేసిన ఘనత ఎన్టీఆర్దే అని తెలిపారు, పేదవారికి పెన్షన్ పథకం జారీ చేసింది కూడా ఎన్టీఆర్ అని వారు తెలిపారు పేదవారికి ఆసుపత్రిలో ఆరోగ్యశ్రీ కార్డులను కూడా ఆయన అనుమతించారు అలాగే రేషన్ కార్డులను కొత్తవి పరిగణలోకి తీసుకువచ్చింది ఎన్టీ రామారావు అని తెలిపారు. ఎన్టీ రామారావు బ్రతుకున్నంత కాలం టిడిపికి ఎలాంటి సమస్యలు లేకుండా ఉండేవి కానీ ఆయన మన అనంతరం చంద్రబాబు నాయుడు వచ్చి చిచ్చులు పెట్టి పార్టీని నాశనం చేశారని వారు తెలిపారు. మళ్లీ టీడీపీని జిల్లాలో పూర్వ వైభవం తీసుకువస్తామని మేము ఎన్టీఆర్ సాక్షిగా తెలుపుతున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో జడ్పీ మాజీ చైర్మన్ శ్రీనివాస్ గౌడ్ నాయకులు పాల్గొన్నారు.

## నవోదయ ప్రవేశ పరీక్ష-2025 ఏర్పాట్లను పరిశీలించిన మండల విద్యాధికారి ఎన్.శంకర్



సదాశివపేట వాస్తవ తెలంగాణ న్యూస్:సంగారెడ్డి జిల్లా సదాశివపేట పట్టణంలో గల సెయింట్ మేరీ హై స్కూల్ లో శనివారం (18/01/2025) రోజున నిర్వహించబడే జవహర్ నవోదయ ప్రవేశ పరీక్ష 2025, ఏర్పాట్లను పరీక్షా కేంద్రాన్ని సందర్శించి పర్యవేక్షించడం జరిగిందని మండల విద్యాధికారి ఎన్.శంకర్ తెలిపారు,6వ తరగతి ప్రవేశం కోసం ప్రతి సంవత్సరం నిర్వహించే ఈ ప్రవేశ పరీక్షలో ఇప్పటికీ ఆన్ లైన్ లో అప్లై చేసుకుని పరీక్షకు సిద్ధంగా ఉన్న విద్యార్థుల పరీక్షకు హాజరవుతారని వారి కొరకు ఏర్పాట్లు పూర్తి చేయడం జరిగిందని,పాఠశాలలో ఏర్పాట్లను పరిశీలించి, సూచనలు చేయడం జరిగిందని బ్లాక్ లెవెల్ ఆఫీసర్ గా ఎం.ఈ.ఓ ఎన్.శంకర్, పరీక్షా కేంద్రానికి చీఫ్ సూపరెంటెంట్ గా విజయ్ కుమార్, సహాయకులుగా ధన్ రాజు,10మంది ఇన్విజిలేటర్లు పరీక్షను నిర్వహిస్తారని మండల విద్యాధికారి ఎన్.శంకర్ తెలిపారు.

## ట్రాఫిక్ నిబంధనలను పాటించి ప్రమాదాలను నివారిద్దాం



సదాశివపేట వాస్తవ తెలంగాణ న్యూస్:సంగారెడ్డి జిల్లా సదాశివపేటతారా ప్రభుత్వ కళాశాల నెహ్రూ యువ కేంద్ర, సంగారెడ్డి ఆధ్వర్యంలో కళాశాల ఎన్ఎస్ఎస్ విభాగాలు మరియు ఎన్సిసి విభాగం సహకారముతో జాతీయ భద్రత వారోత్సవాలలో భాగంగా ట్రాఫిక్ నిబంధనలపై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగిందని కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ కేసెస్ రత్న ప్రసాద్ తెలిపినారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన సంగారెడ్డి ట్రాఫిక్ సర్కిల్ ఇన్స్పెక్టర్ సుమన్ కుమార్ మాట్లాడుతూ వాహనాలను నడిపేటప్పుడు ప్రతి ఒక్కరూ ట్రాఫిక్ నిబంధనలను పాటిస్తే ప్రమాదాలను పూర్తిగా నివారించవచ్చునని తెలిపినారు. వాహనాలు నడిపేవారు కచ్చితంగా సంబంధిత వాహనానికి సంబంధించి లైసెన్సును కలిగి ఉండాలని, పాదచారులు జీబ్రా లైన్స్ వద్ద మాత్రమే రోడ్డును దాటాలని ,ద్విచక్ర వాహనాలపై ఇద్దరు కంటే ఎక్కువ మంది ప్రయాణం చేయరాదని, ఆ ఇద్దరు కూడా కంపల్సరిగా హెల్మెట్లను ధరించాలని, అప్పుడే ప్రమాదాన్ని పూర్తిగా నివారించవచ్చునని తెలిపినారు. అదేవిధంగా మద్యపానము సేవించి వాహనాలను నడపరాదని, ట్రాఫిక్ సిగ్నల్స్ ని ఖచ్చితంగా పాటించాలని ఇద్దరి కంటే ఎక్కువ మంది ద్విచక్ర వాహనాలపై ప్రయాణము చేయవద్దు చేయవద్దని తెలిపినారు. ట్రాఫిక్ నిబంధనలను పాటించకుండా వాహనాలను నడిపితే మరణాలు సంభవించడమే కాకుండా సంబంధిత కుటుంబాలు విచ్ఛిన్నమవుతాయని, దానిని గుర్తించుకొని ప్రధానంగా యువత, విద్యార్థులు రహదారి నిబంధనలు పాటిస్తూ వాహనాలను నడపాలని కోరినారు.తారా కళాశాల ప్రిన్సిపల్ మాట్లాడుతూ తమ కళాశాలకు చెందిన 25 మంది ఎన్సీసీ క్యాడేట్లు మరియు ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు ఈ వారం రోజులపాటు సంగారెడ్డి లోని వివిధ ప్రధాన కూడళ్లలో ఉండి ప్రజలకు ట్రాఫిక్ నిబంధనలపై అవగాహన కల్పిస్తూ, ట్రాఫిక్ అధికారులకి సహకారాన్ని అందిస్తారని తెలిపినారు. తమ కళాశాల విద్యార్థులు విద్యతోపాటు సామాజిక సేవ భావాలను పెంపొందించడానికి ఇటువంటి కార్యక్రమాలను నిర్వహిస్తున్నామని, ఈ కార్యక్రమాలకు నెహ్రూ యువ కేంద్రం వంటి సంస్థల సహకారాన్ని తీసుకుంటున్నామని తెలిపినారు. ఈ కార్యక్రమంలో సంగారెడ్డి జిల్లా ట్రాఫిక్ సిఐ సుమన్ గారు, ట్రాఫిక్ సిబ్బంది ప్రభు వరుణ్, కళాశాల వైస్ ప్రిన్సిపల్ డాక్టర్ జగదీశ్వర్, ఎన్ఎస్ఎస్ అధికారులు డాక్టర్ సదయ కుమార్, డాక్టర్ సుమతీదేవి, డాక్టర్ వాణి, ఇతర అధ్యాపక బృందము తదితరులు పాల్గొన్నారు.

## మేడ్చల్ జిల్లాలో కుత్బుల్లాపూర్ మరియు కూకట్పల్లి నియోజకవర్గం మహిళా కాంగ్రెస్ కొత్త పదవులు



కుత్బుల్లాపూర్ వాస్తవ తెలంగాణ న్యూస్ ప్రతినిధి దుర్గారావు:శనివారం శుభం హోటల్లో రాష్ట్ర మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు మొగిలి సునీత రావు ఆధ్వర్యంలో మేడ్చల్ మహిళా కాంగ్రెస్ రాజనోళ్ళ లక్ష్మి అధ్యక్షతన జరిగిన మేడ్చల్ మహిళా కాంగ్రెస్ జిల్లా వారికి పదోన్నతులు ఇవ్వడం జరిగింది.కూకట్పల్లి నియోజకవర్గం మరియు కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలో మేడ్చల్ మహిళా కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శిగా జాజాల రమ్య మేడ్చల్ మహిళా కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శిగా మెరుగు సునీత మేడ్చల్ మహిళా కాంగ్రెస్ జాయింట్ సెక్రటరీ గా శోభా రాణి దమ్మాయిగూడ మున్సిపల్ అధ్యక్షురాలిగా శోభా మున్సిపల్ దుండీగల్ మున్సిపల్ అధ్యక్షురాలిగా ఖనీస్ ఫాతిమా కొంపల్లి మున్సిపల్ అధ్యక్షురాలిగా మాధవి మేడ్చల్ మహిళా కాంగ్రెస్ ఉపాధ్యక్షురాలిగా జ్యోతి,ఏ బ్లాక్ మహిళా అధ్యక్షురాలు రామగల్ల రమాదేవి,బి బ్లాక్ అధ్యక్షురాలు సంధ్య రాణి,121 డివిజన్ మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు తూర్పటి కృష్ణవేణి,114 మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు పొన్నం రజిత,116 డివిజన్ మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు జోజమ్మ,115 డివిజన్ మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు మరుతిగారు,117 డివిజన్ మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు భారతమ్మ,118 డివిజన్ అధ్యక్షురాలు జ్యోతి జ్యోతి,119 డివిజన్ అధ్యక్షురాలు విజయ లక్ష్మి పదొన్నథులు కుత్బుల్లాపూర్ బి బ్లాక్ అధ్యక్షురాలిగా సొంటీరెడ్డి చైతన్య రెడ్డి కుత్బుల్లాపూర్ బి బ్లాక్ ఉపాధ్యక్షురాలుగా యాస్మీన్ బేగం 129 డివిజన్ మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు అమ్మాజి ఇవ్వడం జరిగింది.

## మేడ్చల్ మహిళా కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శిగా జాజాల రమ్య





కుత్బుల్లాపూర్ వాస్తవ తెలంగాణ న్యూస్ ప్రతినిధి దుర్గారావు:శనివారం శుభం హోటల్లో రాష్ట్ర మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు మొగిలి సునీత రావు ఆధ్వర్యంలో మేడ్చల్ మహిళా కాంగ్రెస్ రాజనోళ్ళ లక్ష్మి అధ్యక్షతన జరిగిన మేడ్చల్ మహిళా కాంగ్రెస్ జిల్లా వారికి పదోన్నతులు ఇవ్వడం జరిగింది.అందులో జాజాల రమ్య మేడ్చల్ మహిళా కాంగ్రెస్ కార్యదర్శి నుండి మేడ్చల్ మహిళా కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శిగా పందొన్నాథులు ఇవ్వడం జరిగింది.నా మీద నమ్మిక యుంచి నాకు పదోన్నతులు ఇచ్చినందుకు మేడ్చల్ మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు రాజనోళ్ల లక్ష్మి మరియు రాష్ట్ర మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు సునీత రావు నా హృదయపూర్వక ధన్యవాదాలు తెలియజేస్తున్నాను.

# మెగా జాబ్ మేళాకు అపూర్వ స్పందన



సదాశివపేట వాస్తువ తెలంగాణ న్యూస్:సంగారెడ్డి జిల్లా సదాశివపేటతారా ప్రభుత్వ కళాశాల సంగారెడ్డిలో ఎన్ఎస్ఎస్ విభాగాల ఆధ్వర్యంలో నిర్మాణ ఆర్గనైజేషన్ సహకారంతో నిర్వహించిన మెగా జాబ్ మేళా విజయవంతంగా నిర్వహించబడిందని కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ తెలిపినారు. ఈ కార్యక్రమాన్ని నిర్వహించడానికి కారణమైన నిర్మాణ ఆర్గనైజేషన్ మేనేజర్ పి సుమన్ మాట్లాడుతూ ఈరోజు ఈ జాబ్ మేళాలో అపర్ణ ఎంటర్ప్రైజెస్, జెప్టో, హెటరో, మెడ్ ప్లస్, రూపీక్, హావెల్స్, ఫ్లిప్కార్ట్ వంటి 24 కంపెనీలు పాల్గొన్నాయని తెలిపినారు. ఈనాటి జాబ్ మేళా కి 147 మంది హాజరు కాగా అందులో వివిధ కంపెనీలలో 91 మంది ఉద్యోగాలను పొందడము జరిగిందని తెలిపినారు. కళాశాల ప్రిన్సిపల్ మాట్లాడుతూ తమ కళాశాలలో ఎక్కువ కంపెనీలతో ఉద్యోగమేళాను నిర్వహించడము చాలా సంతోషంగా ఉందని, భవిష్యత్తులో ఇంకా అనేక కంపెనీలతో ఇటువంటి ఉద్యోగమేళాలను నిర్వహించి నిరుద్యోగులకు ఉపాధి అవకాశాలను కల్పించుటకు ప్రయత్నాలు చేస్తామని, దానికి ప్రస్తుతము ఈ మేళాలో పాల్గొన్న కంపెనీలతోపాటు నిర్మాణ ఆర్గనైజేషన్, మరియు ఇతర కంపెనీలు సహకారాన్ని అందించాలని కోరినారు. ఈ కార్యక్రమములో కళాశాల వైస్ ప్రిన్సిపల్ డాక్టర్ జగదీశ్వర్, ఎన్ఎస్ఎస్ అధికారులు డాక్టర్ సదయ కుమార్ డాక్టర్ వాణి డాక్టర్ సుమతి నిర్మాణార్గనైజేషన్ మరియొక మేనేజర్ పి మాధురి ప్లేస్మెంట్ మేనేజర్ రాము కళాశాల టి ఎస్ కే సి మెంటల్ ఎన్వీ రమణ తదితరులు పాల్గొన్నారు.

# సీఎం సహాయనిధి చెక్కు అందజేత

## జై భీమ్ సేవా సంఘం రాష్ట్ర అధ్యక్షుడు బక్క నరేందర్



మేడ్చల్ వాస్తవ తెలంగాణ:మేడ్చల్ న్యూస్ పూడూరు గ్రామ నివాసి నిరుడు శ్రీకాంత్ కొన్ని రోజుల క్రితం ఆరోగ్యం బాగాలేక ప్రైవేట్ ఆసుపత్రిలో చికిత్స పొందాడు డిశ్చార్జ్ అయిన తర్వాత నీరుడు శ్రీకాంత్ తెలంగాణ ప్రభుత్వానికి సీఎం సహాయ నిధి అప్లై చేయడం జరిగింది తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం పేదల పాలిట పెన్నిధిగా వెంటనే సీఎం సహాయనిధి చెక్కు విడుదల చేసింది 28,500రూపాయలు అందించడం జరిగింది ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర అంబేద్కర్ సేవా సంఘం రాష్ట్ర అధ్యక్షుడు బక్క నరేందర్ సీఎం సహాయనిధి చెక్ ని అందించడం జరిగింది ఈ సందర్భంగా బక్క నరేందర్ మాట్లాడుతూ సీఎం రిలీఫ్ ఫండ్ పేదలకు ఎంతో మేలు చేస్తుందని ఆయన పేరు కొన్నారు ఇలాంటి గతంలో బడుగు బలహీన వర్గాలకు తన వంతు సహాయ సహకారాలు ఎప్పుడూ ఉంటాయని మేడ్చల్ అంబేద్కర్ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు భక్త నరేందర్ హర్షం వ్యక్తం చేశారు ఈ కార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శి ఏర్పులహరి మరియు అంబేద్కర్ సేవా సంఘం సభ్యులు పాల్గొనడం జరిగింది.

# బడి బయట పిల్లలపై విద్యాశాఖ స్పెషల్ డ్రైవ్



మేడ్చల్ వాసవ తెలంగాణ:బడి బయటి పిల్లలపై మేడ్చల్ జిల్లా విద్యాధికారి విజయకుమారి ఆదేశాల మేరకు మండల విద్యాధికారి రంగాచారి ఆధ్వర్యంలో శనివారం స్పెషల్ డ్రైవ్ నిర్వహించారు.ఈ సందర్భంగా ఇటుక బట్టీలు,పౌల్ట్రీ ఫామ్ లలో నివసిస్తున్న కుటుంబాల వద్దకు వెళ్లి చదువుకు దూరమై ఇంటివద్ద ఉంటున్నటువంటి పిల్లలను బడిలో చేర్పించాలని తల్లిదండ్రులకు అవగాహన కల్పించారు.ఎంఈవో రంగాచారి మాట్లాడుతూ 14ఏళ్లలోపు పిల్లలకు ఉచిత నిర్బంధ తప్పనిసరని,విద్యాహక్కు చట్టం ప్రకారం 14ఏళ్లలోపు పిల్లలకు ప్రాథమిక ఉచిత నిర్బంధ విద్య కల్పిస్తామని తెలిపారు.కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు 6నుండి 14ఏళ్లలోపు పిల్లలకు ఉచిత నిర్బంధ విద్యను అమలు చేస్తున్నాయని తెలిపారు.మునీరాబాద్ గ్రామంలోని పౌల్ట్రీ ఫామ్ లో బడి బయట పిల్లలను గుర్తించి వాళ్లను స్థానిక ప్రాథమిక పాఠశాలలో చేర్పిస్తామని తెలియజేశారు. కార్యక్రమంలో సీఆర్పీలు మల్లేశ్,రాకేష్,బి.మల్లేశం,ఏంఐఎస్ కోఆర్డినేటర్ శ్రీనివాస్ పాల్గొన్నారు.

# నూతన సంవత్సర క్యాలెండర్ ను ఆవిష్కరించిన - కాట శ్రీనివాస్ గౌడ్

## సీ2 తెలంగాణ ఛానల్ మరియు వాస్తవ తెలంగాణ పేపర్ సంస్థల ఎడిటర్ చింతల రామకృష్ణ ఆద్వర్యంలో పటాన్చెరు కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ కాట శ్రీనివాస్ గౌడ్ నూతన సంవత్సర క్యాలెండర్ ఆవిష్కరణ





పటాన్చెరు,వాస్తవ తెలంగాణ న్యూస్:సీ2 తెలంగాణ ఛానల్ మరియు వాస్తవ తెలంగాణ దినపత్రిక ఆధ్వర్యంలో ముద్రించిన 2025 నూతన సంవత్సర క్యాలెండర్ ను కాంగ్రెస్ పార్టీ పటాన్చెరు ఇంచార్జ్ కాట శ్రీనివాస్ గౌడ్ నూతన సంవత్సర క్యాలెండర్ ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ప్రభుత్వానికి, ప్రజలకు మధ్య వారధి పత్రికలని, ప్రభుత్వం ప్రవేశపెట్టే సంక్షేమ అభివృద్ధి పథకాలు ప్రజలకు చేరవేయడంలో వాటి పాత్ర కీలకమని అన్నారు. నేటి సమాజంలో పత్రికల పాత్ర కీలకమైందని, వీటికి స్వేచ్ఛ ముఖ్యమన్నారు. "సీ2 తెలంగాణ ఛానల్ మరియు వాస్తవ తెలంగాణ దినపత్రిక క్యాలెండర్ చాలా బాగుందని, అన్ని హంగులతో రూపొందించారని అన్నారు. పత్రిక ఛానల్ పేదలు, కార్మికుల, ప్రజల పక్షాన నిలబడుతుందని తెలిపారు. సమస్యలపై ప్రజలకు, ప్రభుత్వానికి వారధిగా నిలిచిన సీ2 తెలంగాణ ఛానల్ మరియు వాస్తవ తెలంగాణ దినపత్రిక భవిష్యత్తులో దినదినాభివృద్ధి చెందాలని కాట శ్రీనివాస్ గౌడ్ ఆకాంక్షించారు. ఈ కార్యక్రమం లో సంగారెడ్డి జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు కాట సుధారాణి, పటాన్చెరు నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# బాహుదూర్ పల్లి చౌరస్తా నందమూరి తారక రామారావు 29వ వర్ధంతి సందర్భంగా

## నందమూరి తారక రామారావు విగ్రహానికి పాల భిషేకం





కుత్బుల్లాపూర్ వాస్తవ తెలంగాణ న్యూస్ ప్రతినిధి దుర్గారావు:కుత్బుల్లాపూర్ నియోజకవర్గం, బాహుదూర్పల్లి చౌరస్తా లో తెలుగుజాతి కీర్తి మకుటం, తెలుగునేల ముద్దుబిడ్డ, తెలుగువారి ఆత్మగౌరవ ప్రతీక, తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపకులు ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి విశ్వ విఖ్యాత నట సార్వభౌమ స్వర్గీయ పద్మశ్రీ డాక్టర్ నందమూరి తారక రామారావు 29 వ వర్ధంతి సందర్భంగా శనివారం నాడు ఉదయం 11:00 గంటలకు కుత్బుల్లాపూర్ నియోజకవర్గం, బహుదూర్పల్లి చౌరస్తా లో అమోగ రెస్టారెంట్ ఎదురు గా గల స్వర్గీయ నందమూరి తారక రామారావు విగ్రహానికి ముఖ్య అతిథులుగా పాల్గొన్న కుత్బుల్లాపూర్ కాంగ్రెస్ పార్టీ ఇన్ ఛార్జ్ కోలన్ హన్మంత్ రెడ్డి,కోలన్ శ్రీనివాసరెడ్డి, పాలభి షేకం పూలమాల వేసి ఘననివాళులు అర్పించడం మరియు మెడికల్ క్యాంపులు అన్నదానం కార్యక్రమం ప్రారంభించడం జరిగింది.ఇ సందర్భంగా కుత్బుల్లాపూర్ కాంగ్రెస్ పార్టీ ఇన్ ఛార్జ్ కోలన్ హన్మంత్ రెడ్డి మాట్లాడుతూ నాకు మొదటిసారి ఓటు హక్కు వచ్చిన నప్పుడు స్వర్గీయ నందమూరి తారక రామారావు తెలుగుదేశం పార్టీ కి వేసాను అని మహానుభావుడు ఉమ్మడి తెలుగురాష్టానికి మరువలేని సేవలు చేసారని తెలియజేసారు.అదేవిదంగా ఇ కార్యక్రమం నిర్వాహకులు గంజిపల్లి వేణు గోపాల్, జాస్తి సుదీర్ బాబు,పుట్టా నరేందర్ కుమార్, ఆధ్వర్యంలో స్వర్గీయ నందమూరి తారక రామారావు 29 వ వర్ధంతి వేడుకలు వైభవంగా జరిగాయి మరియు మెడికల్ క్యాంపులు, వేయి మందికి అన్నదానకార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈకార్యక్రమంలో కమ్మసంగం బొడ్డు రవిశంకర్, బొడ్డు రంగారావు పరుచూరి శివరాంప్రసాద్, సుంకవల్లి వీరబాబు మరియు నందమూరి అభిమానులు, శ్రేయోభిలాషులు, మిత్రులు, కాలనీ వాసులు తదితరులు పాల్గొన్నారు.

# జర్నలిస్టులకు జాతీయ పెన్షన్ విధానం అమలు చేయాలి

## -కేంద్ర మంత్రి కిషన్ రెడ్డికి జర్నలిస్టు సంఘాల విజ్ఞప్తి



కుత్బుల్లాపూర్ వాస్తవ తెలంగాణ న్యూస్ ప్రతినిధి దుర్గారావు:మీడియా రంగంలో పనిచేసి పదవీ విరమణ పొందిన జర్నలిస్టులకు జాతీయ పెన్షన్ విధానం అమలు చేయడానికి కేంద్ర ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని పలు జర్నలిస్టు సంఘాలు విజ్ఞప్తి చేశాయి. ఈ మేరకు ఇండియన్ ఫెడరేషన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్స్(ఐఎఫ్ డబ్ల్యూజే)జాతీయ కార్యదర్శి పులిపలుపుల ఆనందం, తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్స్ ఫెడరేషన్(టీడబ్ల్యూజేఎఫ్) రాష్ట్ర అధ్యక్షుడు మామిడి సోమయ్య, ఉపాధ్యక్షుడు ఎల్గొయి ప్రభాకర్ తదితరులు శనివారం కేంద్ర మంత్రి జి.కిషన్ రెడ్డిని కలిసి వినతి పత్రం సమర్పించారు. మీడియా రంగంలో పనిచేసి ఉద్యోగ విరమణ చేసిన పాత్రికేయులకు వృద్ధాప్యంలో ఎటువంటి సదుపాయాలు లేక ఇబ్బందులు పడుతున్నారని, ఇలాంటి జర్నలిస్టుల కోసం పెన్షన్ స్కీం అమలు చేస్తామని గతంలో కేంద్ర సమాచార, ప్రసారాల శాఖ మంత్రి స్వర్గీయ సుష్మాస్వరాజ్ హామీ ఇచ్చారని వారు గుర్తు చేశారు. జర్నలిస్టులకు ఒకే విధమైన జాతీయ పెన్షన్ స్కీం అమలు చేయాలన్న డిమాండ్ దేశవ్యాప్తంగా జర్నలిస్టు సంఘాల నుంచి వస్తున్నదని అన్నారు. అదే విధంగా కేంద్ర ప్రభుత్వ పరిధిలో పెండింగ్ లో ఉన్న జర్నలిస్టుల రైల్వే పాస్ లు, ప్రత్యేక రక్షణ చట్టం, జాతీయ మీడియా కమీషన్ ఏర్పాటు వంటి పలు సమస్యలను వారు ప్రస్తావిస్తూ, ఈ సమస్యలను వెంటనే పరిష్కరించాలని మంత్రిని కోరారు. అదే విధంగా హౌసింగ్ సొసైటీల ప్రభుత్వ స్థలాలు ఇవ్వొద్దని ఇటీవల సుప్రీం కోర్టు తీర్పు ఇచ్చిన విషయాన్ని వారు గుర్తుచేస్తూ, కోర్టు తీర్పు వల్ల జర్నలిస్టులకు అన్యాయం జరుగుతుందని అన్నారు. జర్నలిస్టులను ఇతర ఉన్నత వర్గాలతో పోలుస్తూ సుప్రీం కోర్టు తీర్పు ఇవ్వడం బాధాకరమని, దీనిపై కేంద్ర ప్రభుత్వం స్పందించి కోర్టు తీర్పు నిబంధన నుంచి జర్నలిస్టులకు మినహాయింపు లభించే విధంగా చర్యలు తీసుకుని జర్నలిస్ట్ హౌసింగ్ సొసైటీలకు న్యాయం జరిగేలా చూడాలని వారు కోరారు. మంత్రి కిషన్ రెడ్డి స్పందిస్తూ, జర్నలిస్టులకు పెన్షన్ స్కీం అమలు చేసే అంశాన్ని కేంద్ర సమాచార ప్రసారాల మంత్రితో చర్చించి పెన్షన్ స్కీం అమలుకు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. అదే విధంగా హౌసింగ్ సొసైటీలపై సుప్రీం కోర్టు ఇచ్చిన తీర్పు అంశం న్యాయ శాఖ పరిధిలో ఉన్నందున, దీనిపై కేంద్ర న్యాయశాఖ మంత్రితో మాట్లాడతానని మంత్రి కిషన్ రెడ్డి చెప్పారు.

# నేడు అయ్యప్ప స్వామి దేవాలయంలో ఉత్తర నక్షత్ర వేడుకలు



సంగారెడ్డి వాస్తవ తెలంగాణ న్యూస్ ప్రతినిధి టీ మాణిక్యం....... సంగారెడ్డి పట్టణంలోని బైపాస్ రహదారిలోని శ్రీ ధర్మశాస్త్ర అయ్యప్ప స్వామి దేవాలయంలో ఆదివారం ఉత్తరా నక్షత్ర వేడుకలు నిర్వహిస్తున్నట్లు దేవాలయ కమిటీ సభ్యులు శనివారం ఒక ప్రకటనలో ఉదయం ఐదు గంటలకు స్వామివారికి ప్రత్యేక అభిషేకాలు ఆరు గంటలకు గణపతి హెూమం జరుగుతుందని తెలిపారు. రాత్రి 7 గంటలకు అష్టదశ సోపాన మహా పడిపూజ నిర్వహిస్తామని పేర్కొన్నారు. సంగారెడ్డిలో అయ్యప్ప స్వామి ధర్మశాస్త్ర సామి దేవాలయంలో పూజలు చేయడం ఘనంగా ఈ యొక్క వేడుకలకు అందరూ ఉత్తరా నక్షత్ర వేడుకలు కాబట్టి కలిసికట్టుగా ఉండి భక్తులు అధిక సంఖ్యలో రావాలని తెలిపారు. ఎల్లప్పుడూ అయ్యప్ప స్వామి సన్నిధిలో ఉంటే మేలు జరుగుతుంది కనుక రాత్రి పగలు అయ్యప్ప స్వామిని జ్ఞాపకం చేసుకొని పడుకోవాలని గురుస్వామి తెలిపారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని జరిగినటువంటి ధర్మశాల అయ్యప్ప స్వామి దేవాలయం ఉత్తర నక్షత్ర వేడుకలు ఘనంగా నిర్వహిస్తాము కనుక అందరు పాలు అనేది కోరారు.

# స్కూల్స్ మేనేజ్మెంట్ అసోసియేషన్ రాష్ట్ర స్థాయి కార్యవర్గ సమావేశం

పటాన్చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. గ్రామీణ ప్రాంతాల నుండి పట్టణ ప్రాంతాల వరకు పేద, మధ్య తరగతి విద్యార్థులకు తక్కువ ఖర్చుతో నాణ్యమైన విద్యను అందించడంలో ప్రైవేటు పాఠశాలలు కీలకపాత్ర పోషిస్తున్నాయని అన్నారు.

## శ్రీశైల క్షేత్రం శ్రీ శ్రీ మల్లికార్జున స్వామిని దర్శించుకున్న మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలం గౌడ్



కుత్బుల్లాపూర్ వాస్తవ తెలంగాణ న్యూస్ ప్రతినిధి దుర్గారావు:శనివారం ఉదయం శ్రీశైలములో శ్రీ శ్రీ మల్లికార్జున స్వామి దేవస్థానాన్ని కూన శ్రీశైలం గౌడ్ దర్శించుకున్నారు.అనంతరం వేద పండితుల అర్చనలు పొందారు.ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు కూన శ్రీశైలం గౌడ్ మాట్లాడుతూ... హరహర మహదేవ శంభో శంకరుని ఆశీస్సులు తెలంగాణ రాష్ట్ర ప్రజలందరిపై ఉండాలని వారు కోరుకున్నారు.ఈ సందర్భనలో రోయపల్లి మల్లేష్ గౌడ్, వినోద్ రావు, రవీందర్ రెడ్డి తో పాటు తదితరులు పాల్గొన్నారు.

## సర్వేలో లోపాలు ఉంటే కఠిన చర్యలు తీసుకుంటాం:కలెక్టర్ వల్లూరు క్రాంతి




గుమ్మడిదల,వాస్తవ తెలంగాణ న్యూస్:ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేయనున్న పథకాలకు సంబంధించి సర్వేలో లోపాలు ఉంటే కఠిన చర్యలు తీసుకుంటామని సంగారెడ్డి కలెక్టర్ వల్లూరు క్రాంతి హెచ్చరించారు. గుమ్మడిదల మండలంలో శనివారం కలెక్టర్ సర్వేను పరిశీలించారు. ఈ నెల 20 లోగా క్షేత్రస్థాయి పరిశీలన పూర్తి చేయాలి : జిల్లా కలెక్టర్ క్రాంతి వల్లూరు గుమ్మడిదల మండలం లో ఫీల్డ్ వెరిఫికేషన్ ప్రక్రియ తనిఖీ చేసిన కలెక్టర్. ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేయనున్న రైతు భరోసా, ఇందిరమ్మ ఇళ్లు, ఆహార భద్రత (రేషన్ కార్డులు), ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకాల ద్వారా అర్హులైన వారికి లబ్ధి చేకూర్చేందుకు వీలుగా అధికారులు క్షేత్ర స్థాయిలో నిర్వహిస్తున్న ఫీల్డ్ వెరిఫికేషన్ ప్రక్రియను కలెక్టర్ క్రాంతి వల్లూరు శనివారం పరిశీలించారు. గుమ్మడిదల మండలం నల్లవల్లి గ్రామంలో సర్వే బృందం క్షేత్రస్థాయి పరిశీలన జరుపుతున్న తీరును తనిఖీ చేశారు. వివిధ సంక్షేమ కార్యక్రమాల అమలు కోసం అర్హులను గుర్తించేందుకు అవలంభిస్తున్న విధానాలను, సర్వే బృందాలు ఇంటింటికి తిరుగుతూ సేకరిస్తున్న వివరాలను కలెక్టర్ పరిశీలించారు. క్షేత్రస్థాయి పరిశీలన సందర్భంగా సేకరించిన వివరాలను రిజిస్టర్లలో స్పష్టంగా నమోదు చేయాలని కలెక్టర్ సర్వే సిబ్బంది నీ ఆదేశించారు. త్వరితగతిన ఫీల్డ్ వెరిఫికేషన్ ప్రక్రియను పూర్తి చేయాలని, తప్పిదాలకు తావు లేకుండా పూర్తి పారదర్శకంగా లబ్ధిదారుల జాబితా రూపొందించాలని అధికారులను ఆదేశించారు.ఈ సందర్భంగా కలెక్టర్ క్రాంతి వల్లూరు మాట్లాడుతూ, జిల్లా వ్యాప్తంగా అన్ని గ్రామాలలో ఫీల్డ్ వెరిఫికేషన్ కొనసాగుతోందని తెలిపారు. ముఖ్యంగా రైతు భరోసా పథకం ద్వారా అర్హులైన ప్రతి రైతుకు లబ్ధి చేకూర్చేందుకు వీలుగా సాగుకు యోగ్యమైన భూములను సర్వే నెంబర్ల వారీగా క్షేత్రస్థాయి పరిశీలన ద్వారా నిర్ధారించడం జరుగుతోందన్నారు. అదేవిధంగా ఆహార భద్రతా కార్డులను అర్హత కలిగిన కుటుంబాలకు అందించేందుకు వీలుగా ప్రభుత్వ మార్గదర్శకాలకు అనుగుణంగా అధికార బృందాలు క్షేత్రస్థాయి పరిశీలన జరుపుతున్నాయని తెలిపారు. ఈ నెల 20వ తేదీ నాటికి ఆయా పథకాల కింద అర్హులైన వారి జాబితాలను రూపొందించి, 21 నుండి 24వ తేదీ వరకు ఎంపీడీఓలు, తహసీల్దార్లు, మండల స్పెషల్ ఆఫీసర్ల పర్యవేక్షణలో నిర్వహించనున్న గ్రామ సభలలో వాటిని ప్రవేశపెట్టి చదివి వినిపించడం జరుగుతుందన్నారు. గ్రామ సభ ఆమోదం మేరకు లబ్ధిదారుల వివరాలను సంబంధిత పోర్టల్ లో నమోదు చేస్తామన్నారు. ఈ నెల 26 వ తేదీన ప్రభుత్వం రైతు భరోసా, ఇందిరమ్మ ఇళ్లు, ఆహార భద్రత (రేషన్ కార్డులు), ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకాల అమలుకు శ్రీకారం చుట్టి లబ్ధిదారులకు ప్రయోజనం చేకూర్చనుందని కలెక్టర్ తెలిపారు. కలెక్టర్ వెంట సంగారెడ్డి రెవిన్యూ డివిజన్ అధికారి. రవీందర్ రెడ్డి, మండల ప్రత్యేక అధికారి అఖిలేష్ రెడ్డి, తహసీల్దార్ గంగాభవాని, ఎంపీడీఓ.ఉమాదేవి, ఏఓ శ్రీవివాస్,డీటీ కరుణాకర్ రావు, ఆర్ ఐ శ్రీనివాస్ రెడ్డి,మండల సర్వే అధికారులు పంచాయతీ కార్యదర్శులు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## జనవరి 26 గణతంత్ర దినోత్సవ వేడుకలు పగడ్బందీగా ఏర్పాట్లు చేయాలి

-కలెక్టర్ రాహుల్ రాజ్..




వాస్తవ తెలంగాణ న్యూస్ మెదక్ ప్రతినిధి ఆంజనేయులు.శనివారం కలెక్టర్ సమావేశాల్లో వివిధ శాఖల అధికారులతో జనవరి 26 గణతంత్ర దినోత్సవ వేడుకలు నిర్వహణపై సమీక్షించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ కలెక్టరేట్లో యధావిధిగా జెండా ఎగరవేయడం ఉంటుందని, జిల్లా పోలీస్ పెరేడ్ గ్రౌండ్ లో జరుపుకునే జనవరి 26 రిపబ్లిక్ డే అత్యంత వైభవంగా నిర్వహించాలని , ప్రభుత్వ ఆదేశాలు మేరకు ఇందిరమ్మ ఇండ్లు, రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, రైతు భరోసా లబ్ధిదారులకు అందించే విషయంపై సిద్ధంగా ఉండాలన్నారు, సమగ్ర సమాచారంతో రిపబ్లిక్ డే ఇన్విటేషన్ కార్డ్స్ తయారు చేయాలని కలెక్టరేట్ ఏవో ను ఆదేశించారు శాఖల వారీగా చాపట్టబోయే కార్యక్రమాలపై కార్యాచరణ ముమ్మరం చేయాలన్నారు త్రాగునీరు, శానిటేషన్ , మున్సిపల్ కమిషనర్ చర్యలు చేపట్టాలన్నారు ముఖ్య ప్రణాళికాధికారి, జిల్లా పౌర సంబంధాల అధికారి సమన్వయంతో ప్రభుత్వం ఆరు గ్యారెంటీ పథకాల పై ప్రాధాన్యతనిస్తూ , నూతన పథకాలు ఆమలను పరిగణలోకి తీసుకోవడంతో పాటు శాఖల వారి సమగ్ర సమాచారం తో ముఖ్యఅతిథిల ప్రసంగం తయారు చేయాలన్నారు, వైద్య ఆరోగ్యశాఖ ద్వారా 108 అంబులెన్స్ సిద్ధం చేసుకోవడంతో పాటు హెల్త్ క్యాంప్ ఏర్పాటు చేయాలన్నారు, జిల్లా విద్యాశాఖ, ఆరోగ్య, ఆర్టీసీ శకటాలు ఏర్పాటు చేసేందుకు సిద్ధంగా ఉండాలన్నారు, జిల్లా విద్యాశాఖ ద్వారా సాంస్కృతిక ప్రదర్శన నిర్వహించడానికి ముఖ్య అతిథులను, ప్రజలను మెప్పించే విధంగా సరికొత్త ప్రదర్శనలు చేయాలన్నారు, సైబర్ నేరగాళ్లు, రోడ్డు ప్రమాదాలు యువత మొబైల్ ఫోన్స్ , ఇంస్టాగ్రామ్ వాడకం ఈ అంశాలను పరిగణలోకి తీసుకుని వారిలో చైతన్యం వచ్చే దిశగా సంబంధిత శాఖల ద్వారా స్క్రిప్ట్ నాటకం రూపంలో. చూపించాలన్నారు, ఉత్తమ సేవలందించిన ఉద్యోగులకు ప్రశంసా పత్రాల అందించే విషయంలో ప్రభుత్వ అభివృద్ధి సంక్షేమ పథకాలు ప్రజలకు చేరవేయడంలో ఆర్థిక అభివృద్ధి, సామాజిక అభివృద్ధి, సుపరిపాలన, విధుల యందు చిత్తశుద్ధి సంబంధిత అంశాలలో ప్రథమ స్థానంలో ఉన్న ఉద్యోగులను మాత్రమే ఎంపిక చేయాలన్నారు, అగ్నిమాపక శాఖ,పోలీస్ శాఖ ఆధ్వర్యంలో ప్రజలకు అవగాహన పెంపొందించే కార్యక్రమాలు చేయాలన్నారు, షెడ్యూల్ ప్రకారం కార్యక్రమాలు జరుగుతాయని వివరించారు.ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ నగేష్, జడ్పీ సీఈఓ ఎల్లయ్య, డిఆర్ఓ భుజంగరావు, ఆర్డీవో రమాదేవి, సంబంధిత ఇతర శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## జగద్గిరిగుట్ట ఆలయ భూముల కబ్జాలను పరిశీలించిన హైడ్రా కమిషనర్

### ఫిర్యాదులపై బుధవారం హైడ్రా కార్యాలయంలో విచారణ



అబ్దుల్లాపూర్,వాస్తవ తెలంగాణ న్యూస్ ప్రతినిధి దుర్గారావు:కుత్బుల్లాపూర్ నియోజకవర్గం జగద్గిరిగుట్టపై వున్న ఆలయ భూముల ఆక్రమణలపై వచ్చిన ఫిర్యాదుల నేపథ్యంలో హైడ్రా కమిషనర్ ఏవీ రంగనాథ్ శనివారం క్షేత్ర స్థాయిలో పరిశీలించారు.గోవిందరాజుల స్వామి ఆలయం కొలను, గుండం కబ్జా అవుతున్నట్టు పూజారి నరహరి వీడియోను కూడా చూసి ఇక్కడకు వచ్చాం. అలాగే అక్కడ వున్న పర్కి చెరువు కబ్జాలకు కూడా స్థానికులు కమిషనర్ కు చూపించారు. జగద్గిరి గుట్ట ఆలయసముదాయాలను, ఆలయ భూములను కమిషనర్ పరిశీలించారు.2024 జూలైలో హైడ్రా ఏర్పాటు అయింది. అంతకు ముందు నిర్మించిన నివాసాల జోలికి హైడ్రా వెళ్ళదని హైడ్రా కమిషనర్ స్పష్టం చేసారు.2024 జూలై తర్వాత జరిగిన కబ్జాలపై మాత్రం చర్యాలుంటాయని హెచ్చరించారు. కుల సంఘాల పేరిట ఆలయాల భూముల కబ్జాలకు చేసి స్వంతానికి వాడుకోవడాన్ని కమిషనర్ తీవ్రంగా పరిగణించారు. కులసంఘాల పేరిట కబ్జా చేసి ప్లాట్లు చేసి అమ్ముకోవడాన్ని కూడా సీరియస్గా తీసుకున్నారు. గూగుల్ మ్యాప్స్ పరిశీలించి 2024 జూలై తర్వాత వచ్చే కబ్జాలను గుర్తిస్తాం.కబ్జాదారులకు నోటీసులు యిస్తాం. హైడ్రా పోలీసు స్టేషన్ కూడా 15 రోజుల్లో పని ప్రారంభిస్తుంది. కబ్జాదారుల నాన్ బెయిలబుల్ కేసులు పెడతాం.స్థానిక అధికారుల నిర్లక్ష్యంపై ప్రభుత్వానికి నివేదిస్తాం.వచ్చే బుధవారం జగద్గిరి గుట్ట ఆలయ భూములతో పాటు పర్కి చెరువు కబ్జాలపై స్థానికులతో హైడ్రా కార్యాలయంలో సమావేశం ఏర్పాటించేస్తున్నం.అన్ని ఆధారాలతో హైడ్రా కార్యాలయానికి వచ్చి పత్రాలు అందజేయాలని సూచించారు.పర్కి చెరువు పరిరక్షణ కమిటీ ఏర్పాటు చేసి.. చెరువు కబ్జాకాకుండా కాపాడాలని. అధికారులకు సహకరించాలని సూచించారు. స్థానికులు ఒక కమిటీగా ఏర్పడి దేవాలయ భూముల పరిరక్షణకు నడుం బిగించాలని కోరారు. ఈ రెండు కమిటీల వాట్సాప్ గ్రూప్ లలో తనను యాడ్ చేసి సమాచారాన్ని షేర్ చేయాలని సూచించారు. ఉదయం 11 గంటల నుంచి మధ్యాహ్నం 2 గంటలవరకు కమిషనర్ ఏవీ రంగనాథ్ ఆలయ భూముల కబ్జాతో పాటు పర్కి చెరువు కబ్జాలకు పరిశీలించారు.ఈ సందర్భంగా వేంకటేశ్వర ఆలయంలో అర్చకులు ప్రత్యేక పూజలు చేసి ఏవీ రంగనాథ్ కి ఆశీర్వచనాలు అందజేశారు.హైడ్రా కమిషనర్ ఏవీ రంగనాథ్ ఇంత సమయాన్ని వెచ్చించి కబ్జాలకు పరిశీలించడంపై స్థానికులు సంతృప్తి వ్యక్తం చేశారు.హైడ్రా రాకతో కబ్జాల ఆగుతున్నాయని త్వరలోనే మా దేవుడు భూములకు కూడా కబ్జాల విముక్తి కలుగుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు.హైడ్రా కమిషనర్ ఏవీ రంగనాథ్ కి స్థానికులు అభినందనలు తెలిపారు.కబ్జాల నియంత్రణకు హైడ్రా తో కలసి పని చేస్తామన్నారు.హైడ్రా, రెవెన్యూ, ఇరిగేషన్, దేవాయదాయ శాఖల అధికారులతో పాటు స్థానిక పోలీసులు కమిషనర్ ఏవీ రంగనాథ్ క్షేత్రస్థాయి పర్యటనలో పాల్గొన్నారు.

## పెద్దమ్మ గూడెం మహేష్ కుటుంబని పరామర్శించిన సీజీఆర్ ట్రస్ట్ చైర్మన్ గోవర్ధన్ రెడ్డి



జిన్నారం,వాస్తవ తెలంగాణ న్యూస్:సంగారెడ్డి జిల్లా జిన్నారం మండలం మధిర గ్రామం పెద్దమ్మ గూడెం లో ఆత్మ కమిటీ డైరెక్టర్ దుబ్బక మహేష్ తండ్రి దుబ్బక యాదయ్య కొన్ని రోజుల క్రితం అనారోగ్యం తో మరణించడం జరిగింది ఈ విషయం తెలుసుకొని బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు సీజీఆర్ ట్రస్ట్ చైర్మన్ గోవర్ధన్ రెడ్డి శనివారం రోజు వారి కుటుంబని పరామర్శించి అండగా ఉంటామని వారు తెలిపారు ఈ కార్యక్రమం లో స్థానిక నాయకులు బిఆర్ఎస్ నాయకులు జిన్నారం వెంకటేష్ గౌడ్,సింహ రెడ్డి,బోజి రెడ్డి,మంద రమేష్,శ్రీనివాస్ గౌడ్,శ్రీధర్ గౌడ్, మోహన్,భీమ్ రావు, అది రామకృష్ణ,శ్రీనివాస్ యాదవ్,అనిల్,శ్రీకాంత్,ఏలేశ్, బాలేష్,మల్లేష్, అరవింద్,యాదయ్య తదితరులు పాల్గొన్నారు.

## ఉస్మాన్ నగర్ రైతుల సమస్య పరిష్కారానికి కృషి

-ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి



రామచంద్రపురం,వాస్తవ తెలంగాణ న్యూస్: తెల్లాపూర్ మున్సిపల్ పరిధిలోని ఉస్మాన్ నగర్ రేడియల్ రోడ్డులో భూమిని కోల్పోతున్న రైతులకు మెరుగైన నష్టపరిహారం అందించేందుకు కృషి చేస్తున్నామని పటాన్చెరు శాసనసభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి తెలిపారు. శనివారం ఉస్మాన్ నగర్ వార్డు కార్యాలయంలో రైతులు, హెచ్ఎండిఏ అధికారులతో ఆయన సమావేశమయ్యారు. ఈ సందర్భంగా రైతులు తమ ఎదుర్కొంటున్న సమస్యను ఎమ్మెల్యే దృష్టికి తీసుకువచ్చారు. పరిహారం అందిస్తే భూమిని ఇచ్చేందుకు ఎటువంటి అభ్యంతరం లేదని వారు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన ఎమ్మెల్యే జిఎంఆర్ మాట్లాడుతూ.. శర వేగంగా అభివృద్ధి చెందుతున్న తెల్లాపూర్ మున్సిపల్ పరిధిలో ఉస్మాన్ నగర్ నుండి వట్టినాగులపల్లి వరకు నిరూపించిన రేడియల్ రోడ్డు అత్యంత కీలకమని తెలిపారు. ఉస్మాన్ నగర్ పరిధిలో కొంతమంది రైతులు భూమి ఇవ్వకపోవడం మూలంగా రోడ్డు పనులు నిలిచిపోయాయని తెలిపారు. భూమి కోల్పోతున్న ప్రతి రైతుకు ప్రభుత్వంతో చర్చించి మెరుగైన టిడిఆర్ అందించడం జరుగుతుందని తెలిపారు. ఇందుకు స్పందించిన రైతులు భూములు అందించేందుకు సమ్మతించారు. రైతులను కాపాడుకునే పూర్తి బాధ్యత తనదేనని హామీ ఇచ్చారు. ఈ సమావేశంలో హెచ్ఎండిఏ ముఖ్య ప్రణాళిక అధికారి రవీందర్ రెడ్డి, స్థానిక నాయకులు చిట్టి ఉమేష్, పర్సా శ్యామ్ రావు, రైతులు పాల్గొన్నారు.

## గణతంత్ర దినోత్సవ ఏర్పాట్లను పరిశీలించిన ఎమ్మెల్యే జిఎంఆర్



పటాన్చెరు,వాస్తవ తెలంగాణ న్యూస్: రాబోయే గణతంత్ర దినోత్సవం సందర్భంగా పటాన్చెరు పట్టణంలోని మైత్రి మైదానంలో నిర్వహించనున్న ఏర్పాట్లపై వివిధ శాఖల అధికారులతో శనివారం సాయంత్రం స్థానిక శాసన సభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రతి ఏటా మాదిరిగానే జాతీయ జెండా ఆవిష్కరణ, వివిధ పాఠశాలల విద్యార్థులచే సాంస్కృతిక కార్యక్రమాలు, మార్చ్ ఫాస్ట్ నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన పాఠశాలలకు నగదు బహుమతులు అందించడం జరుగుతుందని తెలిపారు. ప్రదర్శనలకు అనుగుణంగా మైదానంలో ఏర్పాట్లను సకాలంలో పూర్తి చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. అనంతరం మైత్రి మైదానాన్ని పరిశీలించారు. ఈ కార్యక్రమంలో పటాన్చెరు కార్పొరేటర్ మెట్టు కుమార్ యాదవ్, జిహెచ్ఎంసి డిప్యూటీ కమిషనర్ సురేష్, మండల విద్యాధికారి నాగేశ్వర్ నాయక్, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ విజయ్ కుమార్, పటాన్చెరు సీఐ వినాయక్ రెడ్డి, వివిధ శాఖల అధికారులు, ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాల హెడ్మాస్టర్లు పాల్గొన్నారు.

Editor, printer, published Owned by CHINTHALA RAMAKRISHNA Gummadidala (M&V) SANGAREDDY DIST TELANGANA State 502313 ph 8499902850/RNI NO:TELTEL/2022/81794